



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :89 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శుక్రవారం 09 జనవరి 2026


# సంక్షమం,అభివృద్ధే లక్ష్యం



**- మహిళల ఆర్థిక ప్రగతి కోసం తాను తెచ్చిన డ్వాక్రా వ్యవస్థ దేశానికే ఆదర్శమన్న సీఎం**

**-ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని వెల్లడి**

**-కూటమి ప్రభుత్వం సంక్షమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టీకరణ**

**-పొదుపు సంఘాలకు వేల కోట్ల రూపాయల విలువైన రుణాల చెక్కుల పంపిణీ**

మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడాలనే సదుద్దేశంతో 30 ఏళ్ల క్రితం తాను ప్రారంభించిన డ్వాక్రా (పొదుపు సంఘాల) వ్యవస్థ, నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు సాధించిన ఆర్థిక స్వావలంబన చూస్తుంటే తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గురువారం గుంటూరులో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సరస్ మేళా 2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "డ్వాక్రా సంఘాలను చూస్తే నా గుండె గర్వంతో ఉప్పొంగుతుంది. 30 ఏళ్ల క్రితం మహిళలు సమావేశాల కోసం బయటకు వస్తే ఎగతాళి చేసిన వారే, ఇప్పుడు వారి ప్రగతిని చూసి అభినందిస్తున్నారు. ఈ రోజు డ్వాక్రా సంఘాలు తిరుగులేని వ్యవస్థగా రికార్డు సృష్టించాయి. రాష్ట్రంలో కోటీ 13 లక్షల మంది డ్వాక్రా మహిళలు రూ. 26 వేల కోట్ల నిధిని, రూ. 5,200 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవడం వారి పట్టుదలకు నిదర్శనం. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 46,590 కోట్ల బ్యాంకు రుణాలు పొందారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు" అని వివరించారు.

ఈ ప్రదర్శన మినీ ఇండియాను తలపిస్తోందని, పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. దేశ రాజధానిలో జరిగే ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రానికి తీసుకొచ్చిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను చంద్రబాబు అభినందించారు.

**ఆడబిడ్డలతో టీడీపీకి ప్రత్యేక అనుబంధం**

తెలుగుదేశం పార్టీకి ఆడబిడ్డలతో ఉన్నది ప్రత్యేక అనుబంధమని చంద్రబాబు గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆనాడే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, వారి ఉన్నత విద్య కోసం తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించానన్నారు. రాష్ట్రంలో 89 లక్షల మంది డ్వాక్రా, 24 లక్షల మంది మెప్మా సంఘాల సభ్యులున్నారని తెలిపారు.

తాను ఇచ్చిన ఐటీ పిలుపుతో ఎంతోమంది ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, ఇప్పుడు ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే 93 వేల మంది సూక్ష్మ, చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా మారారని, డ్వాక్రా మహిళలు విదేశాలకు వెళ్లి శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదిగారని కొనియాడారు.

**సంక్షమం, అభివృద్ధే లక్ష్యం**

ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదని, ప్రజలకు సేవ చేసే సేవకుడని చంద్రబాబు అన్నారు. తమ కూటమి ప్రభుత్వం సంక్షమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పనిచేస్తోందని తెలిపారు. 'తల్లికి వందనం' కింద ఏటా రూ.10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. 'దీపం' పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామన్నారు. 'సంజీవని' కార్యక్రమంతో రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తామని, పేదరికం లేని సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా, స్త్రీ నిధి పథకం కింద డ్వాక్రా సంఘాలకు రూ. 1,375 కోట్ల చెక్కును, సెర్ప్ ద్వారా మరో రూ. 2,171 కోట్ల రుణాలను సీఎం పంపిణీ చేశారు. చేనేత వస్త్రాల స్టాల్స్‌ను సందర్శించిన ఆయన, తన అర్ధాంగి భువనేశ్వరి కోసం ఒక చీరను కొనుగోలు చేశారు. తన భర్త అనారోగ్యంతో బాధపడుతున్నాడని ఓ మహిళ విన్నవించుకోగా, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తక్షణమే రూ. 6 లక్షలు మంజూరు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు



## రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి ఏం అన్నాడో నేనూ అదే అన్నాను: కేటీఆర్

రేవంత్ రెడ్డిని విమర్శించిన తర్వాత తనను అనాలన్న కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమని సంబోధించారో, తాను అదే వ్యాఖ్య చేశానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 'పప్పు' కాదని, 'ముద్దపప్పు' అని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని, ఇప్పుడు తాను కూడా అదే పదం ఉపయోగించానని ఆయన స్పష్టం చేశారు.

"రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అసభ్యకర పదాలు మాట్లాడితే కోపం వచ్చి, నేను కూడా రాహుల్ గాంధీని ఒక మాట అన్నాను. నా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారు. కానీ, నేను కొత్తగా ఏమీ అనలేదు. రేవంత్ రెడ్డి అన్న మాటనే నేను అన్నాను. మీ రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీని 'పప్పు' కాదు 'ముద్దపప్పు' అని అన్నారు. కాబట్టి ఆ విమర్శలు ఏమైనా ఉంటే రేవంత్ రెడ్డిపై చేయండి. మీ సోనియా గాంధీని మీ రేవంత్ రెడ్డి 'బలిదేవత' అన్నారు. అలాంటి వ్యక్తిని తీసుకువచ్చి మీరు ముఖ్యమంత్రిగా చేశారు. తనను ముఖ్యమంత్రిగా చేసిన రాహుల్ గాంధీని 'ముద్దపప్పు' అని అన్నది రేవంత్ రెడ్డే" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ 'దద్దమ్మ' కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం రైతులు కుస్తీలు పట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఒక్క బస్తా యూరియా కోసం కూడా భారీ క్యూలైన్‌లలో గంటల తరబడి నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి క్రాప్ హాలిడేలు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో యూరియా కోసం కుస్తీలు లేవని, విత్తనాల కోసం పోటీ లేదని, కరెంటు కష్టాలు లేవని, క్రాప్ హాలిడేలు లేవని ఆయన వెల్లడించారు.

పెండింగ్ పనులు పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కన పెట్టారని కేటీఆర్ ఆరోపించారు. కేవలం 10 శాతం పనులు పూర్తి చేస్తే వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉన్నా ఈ ప్రభుత్వం ఆ పని చేయడం లేదని విమర్శించారు. పెండింగ్ పనులు పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని, తన బాస్‌కు కోపం వస్తుందనే భయంతో రేవంత్ రెడ్డి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆయన అన్నారు.

## చంద్రబాబు ఒక్కరే మన నాయకుడు: నారా లోకేశ్

**తాను కూడా పార్టీకి ఒక సైనికుడినేనని లోకేశ్ ఉద్ఘాటన -వచ్చే ఎన్నికల్లో గెలిచి చరిత్రను తిరగరాయాలని పిలుపు**

**ప్రతి మూడు నెలలకు నేతల పనితీరుపై సమీక్ష ఉంటుందని హెచ్చరిక**

**కూటమి పార్టీలతో కలిసి 15 ఏళ్ల పాటు ముందుకు సాగాలని సూచన**



"తెలుగుదేశం పార్టీలో మనందరిదీ ఒకటే లైన్, ఒకటే అజెండా ఉండాలి. మన నాయకుడు, పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఒక్కరే. నాతో సహా మిగతావారంతా సైనికులం మాత్రమే. నేను కూడా తెలుగుదేశం పార్టీకి ఒక సైనికుడినే" అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీలో నాయకత్వంపై ఎలాంటి సందిగ్ధతకు తావులేదని, చంద్రబాబు నాయకత్వంలోనే అందరూ పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

ఉండవల్లిలోని తన నివాసంలో నూతనంగా నియమితులైన పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జోనల్ కోఆర్డినేటర్లతో లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ కార్యాచరణ, క్రమశిక్షణ, నాయకుల బాధ్యతలపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు.

వచ్చే ఎన్నికల్లో గెలిచి చరిత్రను తిరగరాయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని లోకేశ్ అన్నారు.

"1999లో మాత్రమే మనం వరుసగా రెండోసారి గెలిచాం. ఆ చరిత్రను పునరావృతం చేయాలి. సొంతిల్లు కంటే కిరాయి ఇల్లుపై దృష్టి పెట్టే ధోరణికి ఫుల్ స్టాప్ పడాలి. పార్టీ ప్రయోజనాలే అందరికీ శిరోధార్యం కావాలి" అని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల పనితీరును ప్రతి మూడు నెలలకోసారి సమీక్షిస్తామని, ఈ నిబంధన రాష్ట్ర కమిటీకి కూడా వర్తిస్తుందని తేల్చిచెప్పారు. తీసుకునే పది నిర్ణయాల్లో మూడు తప్పులు జరిగినా, వాటిని సరిదిద్దుకుని ముందుకు సాగాలని సూచించారు.

పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను ప్రతిఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని లోకేశ్ ఆదేశించారు. "పార్టీ అనేది ఒక వ్యవస్థ, వ్యక్తులపై ఆధారపడకూడదు. అందరూ సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి. 'మై టీడీపీ' యాప్ ద్వారా వచ్చే ఆదేశాలను కచ్చితంగా అమలుచేయాలి. మంగళగిరి విజయమే ఇందుకు నిదర్శనం" అని వివరించారు.

కష్టపడి పనిచేసే ఉత్తమ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చామని, పనిచేసే వారిని పార్టీ గుర్తిస్తుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గాల్లో ప్రజాదర్బార్, కార్యకర్తల సమావేశాలు నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత కొత్త కమిటీలపై ఉందని గుర్తుచేశారు.

ముమ్మందు పార్టీ కార్యక్రమాల వేగం మరింత పెంచుతానని, పార్టీ కోసం పూర్తి సమయం కేటాయిస్తానని లోకేశ్ తెలిపారు. కూటమి పార్టీలతోనూ సమన్వయం చేసుకోవాలని, నెలకోసారి వారితో సమావేశం కావాలని సూచించారు. "మనం 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాపైనా దృష్టిసారించాలి" అన్నారు. వచ్చే ఏడాది చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని కోరారు. 75 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు కార్యకర్తలను స్వయంగా కలుస్తున్నారని, కానీ జగన్ రెడ్డి మాత్రం పరదాలు కట్టుకుని తిరిగారని విమర్శించారు. పార్టీ నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ దాన్ని పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు జోనల్ కోఆర్డినేటర్లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీదా రవిచంద్ర యాదవ్, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవి రావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అమరావతి రెండో దశ భూసేకరణపై

# వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం

**-తొలిదశ భూములనే అభివృద్ధి చేయలేదని విమర్శ-50 వేల ఎకరాలకే లక్ష కోట్లు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్న**

**-చంద్రబాబు, ఆయన బినామీల కోసమే ఈ ప్లాన్ అని ఆరోపణ-రాజధాని పేరుతో రైతులను వంచిస్తున్నారని వ్యాఖ్య**

అమరావతి రాజధానిలో రెండో దశ భూ సమీకరణ చేపట్టాలన్న ప్రభుత్వ ఆలోచనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొదటి విడతలో సేకరించిన భూములనే అభివృద్ధి చేయకుండా మరోసారి భూములు తీసుకోవడం పిచ్చి పని అని అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజధాని కోసం మొదటి దశలో 50 వేల ఎకరాలు తీసుకున్నారు. ఆ భూమిలో రోడ్లు, కరెంటు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికే లక్ష కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా చంద్రబాబే చెప్పారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి, ఎప్పుడు వస్తుందో స్పష్టత లేదు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు" అని జగన్ ప్రశ్నించారు. తొలిదశలో భూములు ఇచ్చిన రైతులు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశ పేరుతో మరో 50 వేల ఎకరాలు ఎందుకు సేకరిస్తున్నారు? మొత్తం లక్ష ఎకరాల అభివృద్ధికి రెండు లక్షల కోట్లు అవసరమవుతాయి. ఈ డబ్బంతా ఎక్కడి నుంచి తెస్తారు? కేవలం చంద్రబాబు, ఆయన బినామీలు దోచుకోవడానికే ఈ భూసేకరణ జరుగుతోంది" అని జగన్ ఘాటుగా ఆరోపించారు. రాజధాని అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం వారికి వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రాజ ముద్రతో పట్టాదారి పాస్ పుస్తకాలు

**తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు**

**ఎస్.నరసాపురం రైతులకు కొత్త పాస్**

**పుస్తకాలను అందజేసిన రెవెన్యూ అధికారులు**



పాయకరావుపేట,(అక్షర విజేత) : ప్రభుత్వం చేపట్టిన రీసర్వే కార్యక్రమంలో భాగంగా మండలంలో ఇప్పటి వరకురీ సర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లోని రైతుల భూములకు యాజమాన్య హక్కు కల్పిస్తూ రాజ ముద్రతో పట్టాదారి పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చురుగ్గా సాగుతున్నట్లు స్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు తెలిపారు.
ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మండలంలోని ఎస్.నరసాపురం స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మంచాల గోపి ఆధ్వర్యంలో ఆ గ్రామ రైతులకు కొత్త పట్టాదారి పాస్ పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్
మహేశ్వరరావుపాసుపుస్తకాల కోసం పంచాయతీ కార్యాలయానికి వచ్చిన ఓ రైతు భుజంపై చేయి ఉంచి రైతన్నా మీకు పాస్ పుస్తకం మంజూరయింది ఇస్తాను తీసుకుంటారా అని ఎంతో ఆప్యాయంగా పలకరించడాన్ని చూసిన మిగతా రైతన్నలు ఎమ్మార్వో రైతుల పట్ల కనపర్చిన ఆదరాభిమానాలకు పాసు పుస్తకాల కోసం అక్కడకు వచ్చిన రైతులు ఒకింత ఆనంద పరవశులయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహేశ్వరరావు మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా ఎస్.నరసాపురం గ్రామంలో 470.52 ఎకరాల విస్తీర్ణంలో ఫ్రీ సర్వే పనులు పూర్తికాగా 330 రైతు పట్టాదారీ పాస్ పుస్తకాలు మంజూరైనట్లు తెలిపారు. జరాయితీ భూములున్న ప్రతి ఒక్క రైతుకు పాస్ పుస్తకాలు అందజేస్తామని తాసిల్దార్ మహేశ్వరరావు తెలియజేశారు. కొత్తగా విడుదల చేసిన పాస్ పుస్తకాల్లో ఎక్కడైనా తప్పులు ఉంటే సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చినట్లైతే పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకుని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజ ముద్రతో కూడిన పట్టాదారి పాస్ పుస్తకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి.త్రినాథ్, వీఆర్వో నాగేశ్వరరావు,గ్రామ పెద్దలు సహా రైతులు పలువురు పాల్గొన్నారు



# గిరిజన విద్యార్థులకు పక్కా భవనాలు కట్టించాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారికి విన్నవించిన సిపిఎం నేత**



అక్షర విజేత మెంటాడ: పాఠశాల పక్కా భవనాలు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం నేత రాకోటి రాములు డీఈవో మాణిక్యాలు నాయుడుకు విన్నవించుకున్నారు. గురువారం ఆంధ్ర, జీటి పేట హైస్కూల్లో ఆకస్మిక సందర్శన సందర్భంగా సిపిఎం నేత రాకోటి రాములు కలవడం జరిగింది.ఆంధ్ర ఆశ్రమ పాఠశాల, రెడ్డివాని వలస ప్రాథమిక పాఠశాల, జీటి పేట హై స్కూల్ పక్కా భవనాలు అసంపూర్తిగా నిర్మాణం చేపట్టి మధ్యలో వదిలేసారు. దీంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాల పక్కా భవనాలపై దృష్టి సారించి చర్య తీసుకుని పాఠశాల భవనాలు పూర్తి చేసి విద్యార్థులు పడుతున్న ఇక్కట్లును తరిమి వేయాలని రాములు ఆయన ను కోరారు.

## సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు తెరవాలి

**-జిల్లా డివిజన్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసు వెల్లడి**



అప్సర విజేత మెంటాడ: పది సంవత్సరాలలోపు ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తెరిచే విధంగా సిబ్బంది కృషి చేయాలని విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసు అన్నారు.గురువారం స్థానిక సబ్ పోస్ట్ ఆఫీసు ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫీసు పథకాలను ప్రజలకు వివరించి,వినియోగించుకునే విధంగా ప్రచారం చేయాలని కోరారు.సుకన్య మహోత్సవ మేళాను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ పి.సాయి కృష్ణ, బిపియంలు, ఎబిపియంలు,పాల్గొన్నారు..

# మేలిగనూరులో వాల్మీకి బోయల శంఖారావం

**- 40 సంవత్సరాలుగా వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని అలుపెరుగని పోరాటం**

**- వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించేంతవరకు పోరాటం ఆగదు**

**- రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ, రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న**

అక్షర విజేత మంత్రాలయం:
కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం మేలగనూరు గ్రామంలో నది చాగి, మేలగనూరు గ్రామ వాల్మీకి నాయకులతో వాల్మీకి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నది చాగి మారెన్న అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరము 2026లో మేలగనూరు రామలింగేశ్వర స్వామి గుడి దగ్గర వాల్మీకుల బోయల శంఖారావం సభతో పోరాటానికి నాంది పలుకుతున్నామని. ఇకనుంచి ఉద్యమాలను ఉధృతం చేస్తామని, గ్రామ గ్రామాన వాల్మీకి సభలు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండల స్థాయిలో మీటింగ్లు ఏర్పాటు చేస్తామని వాల్మీకుల అందరిని చైతన్య పరుస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గ స్థాయిలో వాల్మీకుల చైతన్య సభ లు పెడతామని వాల్మీకి బి లక్ష్మణ తెలిపారు. ఇంతకుముందే 40 సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రంలో కూడా రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు వాల్మీకి సింహగర్జన లు



వాల్మీకి మహాసభలు,పెట్టి రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి బోయాలను ఐక్యత పరిచి చైతన్యవంతం చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఉంది కనుక ఈసారి తప్పకుండా వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తారని వాల్మీకి బి లక్ష్మణ ఆశాభావం వ్యక్తం చేశారు.కానీ మన వంతు కృషి చేద్దామని త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని, ఉప ముఖ్యమంత్రి శ్రీ కె పవన్ కళ్యాణ్ ని కలిసి మాట్లాడదామని వాల్మీకి బి లక్ష్మన్నతెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించుట ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ కాదని శ్రీ వాల్మీకి బి లక్ష్మణ జోష్యం చెప్పారు.
రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గాపురం చిన్న ఈరన్న మాట్లాడుతూ మనమందరం ఐక్యమత్యంతో ఉండి పోరాటాలకు ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని తెలిపారు.



ఇప్పటినుంచి ప్రతి గ్రామం ప్రతి మండలం ప్రతి నియోజకవర్గం లో వాల్మీకి బోయల సమావేశాలు ఏర్పాటు చేస్తామని అందరూ ఐక్యమత్యంతో ముందుకు ముందుకు వచ్చి పోరాటాన్ని ఉధృతం చేద్దామని తెలిపారు.
రాష్ట్ర నాయకులు లంకా రెడ్డి, నది సాగి మారన్న, నది చా గీ పకీరప్ప,కుంటనాల మారెప్ప, కాత్రికి చంద్ర, కుంభ లూరు మహాదేవ, మేలగునూరు వెంకటేశులు వాల్మికుల సభను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో పోరాడటాన్ని ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు.
ఈ సభకు నది చా గీ మేలగునూరు గ్రామ వాల్మీకి బోయ నాయకులు, వాల్మీకి బోయ ప్రజలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ముడుపుల సేవ

అక్షర విజేత మెంటాడ: మండల కేంద్రమైన మెంటాడ శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం లో ఈరోజు (గురువారం) అలివేలుమంగా స్వరూపంలో ఉన్న లక్ష్మదేవికి భక్తిశ్రద్ధలతో భక్తులు ముడుపుల సేవా నిర్వహించారు. ఈ ముడుపుల సేవకు మహిళలు 11 పసుపుకొమ్ములు, 11 రూపాయలు, ఒక పసుపు రంగు జాకెట్ ముక్క లో పెట్టి ముడుపు కట్టి అమ్మవారి పాదాల చెంత ఉంచి లక్ష్మదేవికి విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ పురోహితులు వేదమంత్రాలతో అలివేలుబంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు సమర్పించి శ్రీ లక్ష్మదేవి ముడుపుల సేవ ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందడానికి మెంటాడ తదితర గ్రామాల నుండి మహిళలు భక్తులు పెద్ద ఎత్తున వచ్చి అలివేలుమంగా పద్మావతి సహిత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ని పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందారు.



# చిలకలూరిపేటనారాయణ స్కూల్ బ్రాంచ్‌లో మాస్టర్ చీఫ్ నారాయణ ప్రోగ్రాం



చిలకలూరిపేట అక్షర విజేత నారాయణ స్కూల్ చిలకలూరిపేట బ్రాంచ్ లో మాస్టర్ చీఫ్ నారాయణ ప్రోగ్రాంకార్యక్రమం ఉత్సాహంగా మరియు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో సృజనాత్మకత, నేర్చుకునే ఆసక్తి, టీమ్‌వర్క్ మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ముఖ్య లక్ష్యంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనిత , ఏజీఎం ఏజీఎం లక్ష్మణ్ రెడ్డి , జెడ్ సి ఓ ఎస్.కె. గౌసియా మరియు వైస్ ప్రిన్సిపాల్ నాగవర్ధని హాజరై విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల వంటకాలను స్వయంగా తయారు చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్న వయసులోనే వంటక కళపై ఆసక్తి చూపుతూ, పరిశుభ్రత, సృజనాత్మకత మరియు సమన్వయాన్ని అద్భుతంగా చూపించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కె .శేషగిరి రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ,“ఇలాంటి ప్రాక్టికల్ మరియు క్రియేటివ్ కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు జీవన నైపుణ్యాలను పెంపొందిస్తాయి” అని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల మార్గనిర్దేశంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. తల్లిదండ్రులు కూడా కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించి పిల్లల ప్రతిభను ప్రశంసించారు.ఈ మాస్టర్ చీఫ్ నారాయణ ప్రోగ్రాం విద్యార్థులకు ఒక వినూత్న అనుభవంగా నిలిచి, ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన ఎం .కే. గురురాజరావు

అక్షర విజేత మంత్రాలయం:
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున నేను చేసిన నిరంతర సేవలు, ముఖ్యంగా న్యాయ విభాగంలో పార్టీకి సంబంధించిన అంశాలపై అంకితభావంతో కృషి చేసిన ఫలితంగా, ఈరోజు రాష్ట్ర స్థాయిలో న్యాయ విభాగంలో సంయుక్త కార్యదర్శిగా నాకు స్థానం కల్పించడాన్ని నేను గౌరవంగా భావిస్తున్నాను.పశ్చిమ ప్రాంతానికి చెందిన, మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా నాకు రాష్ట్ర స్థాయిలో ఈ అవకాశం కల్పించిన పెద్దలు పూజ్యులు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి, వై. బాలనాగిరెడ్డి. మంత్రాలయం ఎమ్మెల్యే కి, వైస్సార్సీపీ నేతలు వై. ప్రదీప్ రెడ్డి కి, వై. ధరణి రెడ్డి. కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.
అలాగే ఎల్లప్పుడూ నన్ను వెన్నంటి నిలిచి ప్రోత్సహించిన పార్టీ పెద్దలకు, సీనియర్ నాయకులకు, మిత్రులకు, బంధువులకు మరియు పార్టీ కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన నాటి నుంచి నేటివరకు ఎలాంటి వ్యక్తిగత ఆశలు లేకుండా, నిస్వార్థంగా, క్రియాశీల రాజకీయాల్లో పాల్గొంటూ, న్యాయ విభాగంలో పార్టీకి సంబంధించిన అంశాల్లో నిరంతరం కృషి చేస్తూ, పార్టీ అభిప్రాయాలను మీడియా ద్వారా ధైర్యంగా ప్రజల ముందుకు తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన నా సేవలను పార్టీ గుర్తించడం నాకు ఎంతో సంతృప్తినిస్తోంది.ఇకపై కూడా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పెద్దల ఆశీర్వాదాలతో, కార్యకర్తల ప్రేమతో మరింత బాధ్యతాయుతంగా పార్టీ సేవలో ముందుకు సాగుతానని ఈ



సందర్భంగా తెలియజేస్తున్నాను.
ఎం.కె. గురురాజ రావు
రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగం

# శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం ఆహ్వాన పత్రికను శ్రీ రాఘవేంద్ర స్వామి పీఠాధిపతి శ్రీ సుభూదేంద్ర తీర్థ స్వామీజీకి అందజేసిన -వైయస్సార్సీపి రాష్ట్ర కార్యనిర్వహణ కమిటీ సభ్యులు వై సీతారామరెడ్డి

అక్షర విజేత మంత్రాలయం:
శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం ఆహ్వానం పత్రికను శ్రీమఠం పీఠాధిపతికి సుభుదేంద్ర తీర్థులకు ,వైయస్సార్సీపి రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై సీతారామిరెడ్డి అందజేశారు. శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం నకు మరియు గ్రామ దేవత మంచాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్న మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై సీతారామరెడ్డి





# 31వ రోజుకి చేరుకున్న ఆదోని జిల్లా సాధన జేఏసీ నిరాహార దీక్షలు

**-ఆదోని జిల్లా గా అడగడం మా హక్కు**





అక్షర విజేత ఎమ్మిగనూరు:
ఆదోని జిల్లా సాధనకై ఎమ్మిగనూరు జేఏసీ రిలే నిరాహార దీక్షలు 31వ రోజుకు చేరుకున్నాయి ఈ దీక్షలో భాగంగా జేఏసీ నాయకులు కమల గణేష్, బతకన్న రఘు ఎల్లప్ప,సత్యనారాయణ రెడ్డి, బాలరాజు, బాబు నాయకులు కూర్చోవడం జరిగింది ఈ సందర్భంగా జేఏసీ నాయకులు రాజు అనీఫ్ ఏసేపు సత్యన్న శేఖర్ కాజా కృష్ణ మాట్లాడుతూ కర్నూల్ పశ్చిమ ప్రాంత ఆదోని జిల్లా కొరకు రిలే నిరాహార దీక్షలని రాస్తరో ఒకలని వివిధ కోణాల్లో ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తూ ఉంటే ఈ కూటమి ప్రభుత్వం నాయకులు మాత్రం తమ తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడం బాధాకరమని మా పశ్చిమ ప్రాంత సమస్యలను మీరు చూశారా అని మేము పడుతున్నటువంటి బాధ మీకు తెలుసా అని ఇక్కడి నుండి కర్నూలుకి అనారోగ్యంతో ఉన్నటువంటి వ్యక్తులను తీసుకుని వెళ్తే మధ్యలో ఎన్ని ప్రాణాలు పోతున్నాయో మీకు తెలుసా అని వారు ప్రశ్నించడం జరిగింది. మా తాతల కాలం నుండి మా జీవితాలు బానిసత్వంలోనే పడి బతకడం జరుగుతుందని మాకు ఎన్ని భూములు ఉన్నా కూడా నీరు వసతి లేనందుకుగాను వలసలకు వెళ్లి బతకడం ఆనవాయితీగా మార్చుకున్నటువంటి మా దుస్థితి మీకు తెలుసని వారు ఆవేదన వ్యక్తం చేశారు మా ప్రాంతం నుండి కర్నూల్ నగరానికి వెళ్లాలంటే 150 కిలోమీటర్ల కు ఉండడం జరుగుతుంది ఇదే కాకుండా ఈ ప్రాంతానికి సంబంధించినటువంటి రోడ్ల దుస్థితి మనం చెప్పుకోవాల్సినటువంటి అవసరమైతే లేదు అంత దయనీయంగా ఉండడం జరుగుతుందని మేము పనిబడి కర్నూల్ నగరానికి ఉదయం బయలుదేరామంటే వెళ్లేసరికి మధ్యాహ్నం అవ్వడం జరుగుతుంది ఆ సమయంలో ఏ అధికారి ఉంటాడో ఉండడు కూడా తెలియనటువంటి పరిస్థితుల్లో మా ప్రాంత ప్రజలు జీవిస్తున్నారు ఇకనైనా నాయకులు స్పందించి మా బాధలను అర్థం చేసుకొని ఆదోని జిల్లా చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మంత్రుల ఇళ్లను అసెంబ్లీ ముట్టడిలకు కూడా వెనుకాడ బొమ్మని వారు హెచ్చరించారు

# అంగరంగ వైభవంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టినరోజు వేడుకలు

**-ప్రజాప్రతినిధులు, అతిరధ మహారథుల శుభాకాంక్షలతో పండుగ వాతావరణం**





అక్షర విజేత జీలుగుమిల్లిపోలవరం నియోజకవర్గంకొయ్యలగూడెం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు పోలవరం నియోజకవర్గం నలుమూలల నుంచి అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వేదిక ప్రాంగణం మొత్తం పూల అలంకరణలు, బ్యానర్లు, ఫ్లెక్సీలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. అతిరథ మహారథుల రాకతో కార్యక్రమం మరింత వైభవోపేతంగా మారింది. సర్వమత ప్రార్థనలతో ప్రారంభమైన ఈ వేడుకలు ప్రజల హర్షధ్వానాల మధ్య కొనసాగాయి. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు పెద్దపీట వేశారు. ముందుగా మెగా ఉచిత వైద్య శిబిరాలు మరియు రక్తదాన శిబిరాలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. వైద్య శిబిరాల్లో నిపుణులైన వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందజేశారు. రక్తదాన శిబిరాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి మానవతా విలువలను చాటుకున్నారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రజలతో మార్కెట్ యార్డ్ ఆవరణ కిక్కిరిసిపోయింది. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తన సరళమైన స్వభావాన్ని మరోసారి నిరూపించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణపై తన నిబద్ధతను చాటుతూ, పుట్టినరోజు సందర్భంగా అత్యవసర వైద్య సేవలను మరింత మెరుగుపరచే లక్ష్యంతో స్వంత నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ అంబులెన్స్ సేవలు పోలవరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. అనంతరం మహిళల్లో సాంస్కృతిక స్ఫూర్తిని, సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మరియు పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. మహిళల ఉత్సాహాన్ని ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతిని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసి, క్రీడల ద్వారా యువత శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆయన అన్నారు. యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచేందుకు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "ప్రజల ప్రేమాభిమానాలే నాకు నిజమైన పుట్టినరోజు కానుక. ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తాను. పోలవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు మీ అందరి సహకారం అవసరం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు, ఎస్టి కమిషన్ చైర్మన్ జవహర్, జడ్పీ చైర్మన్ గంట పద్మశ్రీ,మాజీ ఎంపీ మాగంటి బాబు, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, షాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, జనసేన జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్, ఎస్టి కమిషన్ మెంబర్ కాకి లక్ష్మి, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ చౌటుపల్లి విక్రమ కిషోర్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, టిడిపి నాయకులు దాకారపు కృష్ణ, కొయ్యలగూడెం సొసైటీ ప్రెసిడెంట్ దగ్గిన శ్రీనివాస్, కోన కుమార్ బాబు, మన్నిడి సాయిబాబా, పారేపల్లి రామారావు, సరిపెల్లి సత్యనారాయణ రాజు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సొసైటీ ప్రెసిడెంట్లు, కోటమి పార్టీలో మండల అధ్యక్షులు, అధికారులు, ప్రజలు, కోటమ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

**-ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**-గ్రంథలయ సంస్థ చైర్మన్ అంజయ్య**



సంగారెడ్డి)
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ 217 వా జయంతి వేడుకలు బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా గ్రంథలయ సంస్థ అంజయ్య మాట్లాడుతూ ఈ లైబ్రరీలో భారతీయ భాషల స్కాన్ అండ్ రీడ్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు దీని ద్వారా విజువల్లి ఛాలెంజ్ విద్యార్థులు ముద్రత పుస్తకాలను నేరుగా స్కాన్ చేసి చదవగలరని చెప్పారు ఆఫ్లైన్లతో పాటు గూగుల్ ఏఐ ఆధారిత ఆన్లైన్ విధానాలు కూడా అందుబాటులో ఉంటాయని వివరించారు. దృష్టిలోపం గల వారి వినియోగానికి అనుగుణంగా 10 ఏంజెల్ ప్లేయర్లు డీజీ ప్లేయర్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు వీటి ద్వారా స్కాన్ చేసిన పుస్తకాలు ఫైల్లు పిడిఎఫ్ ఫార్మాట్ లో ఉన్న పుస్తకాలను కాపీ చేసి వినియోగించుకోవచ్చని కంప్యూటర్ అవసరం లేకుండానే తెలుగు హిందీతో తదితర భారతీయ భాషల పుస్తకాలను ఆడియో రూపంలో తినే సౌకర్యం ఉందని భారతీయ యాసతో స్పష్టంగా చదివే విధానం ఈ లైబ్రరీ ప్రత్యేకంగా ఆకర్షణీయంగా ఉంటుందన్నారు అలాగే బ్రెయిన్ ప్రింటింగ్ సదుపాయం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఇంగ్లీష్ లేదా తెలుగు భాషల్లో ఉన్న పుస్తకాలను పిడిఎఫ్ లేదా ముద్రిత రూపంలో బ్రెయిలీ లిపిలోనికి మార్చి ముద్రించడం ద్వారా దృష్టిలోపం గల వారికి బ్రెయిలీ లిపి ద్వారా సులువుగా చదవగలరని వివరించారు. జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంజయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆలోచన మేరకు ఈ సౌండ్ లైబ్రరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు సద్వినియోగం చేసుకున్నప్పుడే ఫలితం ఉంటుందని పేర్కొన్నారు ప్రభుత్వం సహకారంతో దివ్యాంగులు మరింత ముందుకు సాగాలని ఆకర్షించారు. అంతకు ముందు లూయిస్ బ్రెయిలీ 20017వ జయంతి వేడుకలు నిర్వహించి ప్రత్యేక క్యాలెండర్ ను ఆవిష్కరించారు.



# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

**ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్**

ఉమ్మడి వరంగల్ జిల్లా జనవరి 8
గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్ అన్నారు. సీఎం కప్ 2025 రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ గురువారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ఎదుట ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అజీజ్ ఖాన్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఔత్సాయిక క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో హనుమకొండ జిల్లాలోని ప్రతి గ్రామంలో క్రీడల పై అవేర్నెస్ పెంచేందుకు సీఎం కప్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ రవి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే ఎందుకే సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నారు. హనుమకొండ యువజన క్రీడా అధికారి గుగులోత్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సీఎం కప్ టార్చ్ ర్యాలీ రెండు రోజులపాటు హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాలలో నిర్వహిస్తున్నమని చెప్పారు. మొదటి రోజు జీఎన్ఎస్ స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ పబ్లిక్ గార్డెన్ అదాలత్, హంటర్ రోడ్డు, నాయుడు పెట్రోల్ పంప్, మామునూర్, వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్, ఐనవోలు ఆర్చ్ నుండి జడ్.పి.హెచ్.ఎస్ పున్నేలు, ఐనవోలు, వెంకటాపూర్, వనమాల కనపర్తి, తరాలపల్లి, రాంపేట కడిపికొండ, జిహెచ్ఎస్ కాజీపేట, మడికొండ, ధర్మసాగర్, జానకిపురం, మల్లికుదుర్ల, సోడషపల్లి, వేలేరు, కొత్తకొండ, ముల్కనూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, హసన్ పర్తి మీదుగా జేఎన్ఎస్ కు చేరుకుంటుందని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 9 వ తేదీన కమలాపూర్ మండలం అంబాల, గూడూరు, లక్ష్మపూర్, శనిగరం, నడికూడ, పరకాల, కామారెడ్డి పల్లి, శాయంపేట, ఆరేపల్లి, తిరుమలగిరి ఆత్మకూరు, గూడెప్పాడ్, ఊరుగొండ, ఒగ్లాపూర్, దామెర, ఆరేపల్లి ములుగు రోడ్డు మీదుగా టార్చ్ ర్యాలీ తిరిగి హనుమకొండ లోని జె ఎన్ ఎస్ కు చేరుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనం కలెక్టర్ రవి, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వరద రాజేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు.

**-.పెద్ద శంకరంపేట్ ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి**





.పెద్ద శంకరం పేట,మెదక్ జిల్లా )చైనా మంజా విక్రయం, వినియోగం పూర్తిగా నిషేధించబడిన నేపథ్యంలో పెద్ద శంకరంపేట్ మండలంలో ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం షాపులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గాలిపటాలు, విక్రయించే దుకాణాలతో పాటు ఇతర వాణిజ్య కేంద్రాలను పరిశీలించారు. నిషేధిత చైనా మంజాను విక్రయించినా లేదా నిల్వ ఉంచినట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలుతీసుకుంటామని ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి హెచ్చరించారు. చైనా మంజా వలన పక్షులు, జంతువులు, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉందని, ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రభుత్వం దీనిపై పూర్తిస్థాయిలో నిషేధం విధించిందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని స్పష్టం చేశారు. చైనా మంజా విక్రయాలపై ఎవరైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ తనకి లో పెద్ద శంకరంపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం 2026 కాలమానిని ఆవిష్కరణ



జహీరాబాద్, జనవరి 8) జహీరాబాద్ పద్మశాలి సంఘం 2026 సంవత్సరం కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక పద్మశాలి భవన్ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. ఈ కాలమానినిని స్థానిక ప్రఖ్యాత వైద్య నిపుణులు పట్నం గిరి, స్థానిక వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బిక్షపతి ఆవిష్కరించారు. కాలమానిని ప్రకారం తిథులు, పండుగలు, స్థానికంగా చేసుకొనే ఉత్సవాలతో రమణీయంగా తీర్చి దిద్దారు. ఈ సందర్భంగా డాక్టర్ గిరి మాట్లాడుతూ స్థానిక పద్మశాలి సంఘం సంఘటితంగా ఉండి కార్యక్రమాలు జరుపుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మెజారిటీ కుటుంబాలుగా ఉన్న పద్మశాలీయులు రాజకీయ రంగంలోనూ రాణించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి అభిలషించారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్దన్ ముఖ్య అతిథులును దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ రమేశ్, కోశాధికారి రంగా అరుణ్ లు పుష్ప గుచ్ఛాలను అందజేశారు. కార్యక్రమానికి కార్యనిర్వాహక సభ్యుడు ఎన్నం రఘు వందన సమర్పణ చేయగా సంఘం ఉపాధ్యక్షులు కనుకుంట్ల నర్సిములు, పగిడిమర్రి రాములు, కొండా శివరాజ్, ముఖ్య సలహాదారులు దోమల పండరి పండాలి ప్రభు, పెగడ శ్రీనివాస్, సగ్గం విజయ్,ఇంజమూరి మల్లేశం, దార మధు, అప్పం శ్రీకాంత్, సగ్గం శ్రీనివాస్, అప్పం శ్రీనివాస్, చిప్ప సత్యనారాయణ, కరదాస్ ప్రేమ్, గుంజిటి విజయ్, సగ్గం చంద్రశేఖర్, గడ్డం పాండులు పాల్గొన్నారు

# పట్టణ గ్రామాల్లో సంక్రాంతి శోభ.

## -గ్రామాల్లో కనుమరుగవుతున్న డూ... డూ.... బసవన్న లు..

రేపల్లె . 8.1.26 సంక్రాంతి తెలుగువారి అతిపెద్ద పండుగ.. ఇది పంటల పండుగ. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయం. శుభానికి మంచికి సంకేతం.. సాధారణంగా మూడు రోజులు జరుపుకుంటారు భోగి మకర సంక్రాంతి కనుమ. ఈ పండుగ లో భోగి మంటలు. కొత్త బియ్యంతో పొంగలి. పిండి వంటలు గొబ్బెమ్మలు గంగిరెద్దులు హరిదాసులు గాలిపటాలు కోడిపందాలు వంటి సాంప్రదాయ కార్యక్రమాలు ఉంటాయి ఇది గ్రామీణ సంస్కృతికి ప్రకృతికి కృతజ్ఞత తెలియజేసే పండుగ.. మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అతి పెద్ద పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటి అయితే ఈ పండుగ పట్టణ పల్లె ప్రాంతాల్లో ఆనందంగా ఉత్సాహంగా సంతోషంగా సందడి వాతావరణం లేకుండా కుటుంబ సభ్యులందరూ బంధుమిత్రులతో కలిసి దూర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు వచ్చి ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు అయితే సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడే విధంగా సన్నాయి ఊదుతూ ఈ పండుగ సమయంలో గంగిరెద్దులు ఆడించేవాళ్లు వస్తూ ఉంటారు అయితే ఈ గంగిరెద్దులు పట్టణ పల్లె ప్రాంతాల్లో రాను రాను కనుమరుగవుతున్నాయి.. అమ్మ అడుక్కునేందుకు రాలేదు మన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేసేందుకు గంగిరెద్దులను తీసుకుని సన్నాయి మ్రోగిస్తూ మీ ఇంటికి వచ్చాం శుభం కలగాలి అంటూ గంగిరెద్దు వెంట తీసుకుని వచ్చిన వ్యక్తి అనే మాటలు నేడు వినిపించడం లేదు.. వస్తు.. ధన వస్త్రాలు తమ వంతు గంగిరెద్దుల వాళ్లకు ఇంటి యజమానులు ఉడత భక్తిగా తమ సహాయాన్ని అందిస్తూ ఉంటారు అలాంటి బసవన్నలు గంగిరెద్దులు వారు ప్రస్తుతం ఎక్కడో కొంతమంది ఈ సంక్రాంతి పండుగ సమయంలో పట్టణ పల్లె ప్రాంతాల్లో అరుదుగా కనిపిస్తున్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది..



# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితుడికి జైలు శిక్ష.. జరిమానా.

. రేపల్లె రేపల్లె ఆర్టీసీ. డిపో లో గతములో రేపల్లె డిపో మేనేజర్ గా పని చేసిన వై అప్పాజీ అను అతనినిఆర్టీసీ డ్రైవర్ గా పని చేసే కె శ్రీనివాసరాజు అను అతను 08.10.2021 వ తేదీన తిట్టి కులం పేరుతొ దూషించినారని రేపల్లె పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇచ్చినారు. అప్పటి సి ఐ..సూర్యనారాయణ ఎస్సీ ఎస్టీ యాక్ట్ 2015 కేసు నమోదు చేసినారు. కేసులో దర్యాప్తులో భాగంగా అప్పటి బాపట్ల డి.ఎస్.పి ఏ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. బాపట్ల జిల్లా ఎస్పీ. ఉమామహేశ్వర్ అదేశాల మేరకు రేపల్లె డి.ఎస్.పి. శ్రీనివాసరావు సూచనల మేరకు రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ . ఏ.మల్లికార్జునరావు సాక్షులను సరిఅయిన తర్ఫీదు ఇచ్చి సకాలములో కోర్ట్ లో హాజరు పెట్టి సాక్ష్యం చెప్పించినారు. ఈ కేసు లో కోర్టులో సీనియర్ పీపీ షేక్ మొబీనా బేగం ప్రాసిక్యూషన్ నిర్వహించారు.కేసు విచారణలో భాగంగా నాలుగవ ఏ డీజే.కోర్ట్ గుంటూరు లో జడ్జి ఆర్. శరత్ బాబు పైన తెలిపిన ముద్దాయి పై నేరం నిరూపణ అయినందున అతనికి ఒక సంవత్సరము జైలు శిక్ష 500/- రూపాయలు జరిమానా 6 నెలలు జైలు శిక్ష విధించారని పట్టణ సీఐ మల్లికార్జున రావు తెలిపారు..




# వాట్సప్ గవర్నెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోండి..

## –ఎస్ఐ తిరుపతిరావు

రేపల్లె నిజాంపట్నం ,. 8... 1.2026 వాట్సప్ గవర్నెన్స్ సేవలను ప్రజలు సద్విని చేసుకోవాలని నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరుపతిరావు సూచించారు బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ద్వారా వాట్సాప్ గవర్నమెంట్ లో ఈ సేవలు ద్వారా ఎఫ్ఐఆర్ డౌన్లోడ్ ఈ చలాన్ చెక్ చెల్లింపు ఈ పిటిషన్ వంటి సేవలను సులభంగా పొందవచ్చు అన్నారు. ప్రజలు 9552300 009 ఫోన్లో సేవ్ చేసి వాట్సాప్ లో హాయ్. అని మెసేజ్ పంపితే అవసరమైన సేవలను పొందవచ్చునని ఎస్ఐ తెలిపారు.



# ఐదవ రోజుకు చేరిన ఎమ్మిగనూరు జిల్లా దీక్షలు

### ప్రధాన కూడలిలో నిరసన తెలిపిన ఉద్యమకారులు ఎమ్మిగనూరు

### ప్రజలకు రాజకీయ ప్రజాప్రతినిధులు క్షమాపణలు చెప్పాలి

ఎమ్మిగనూరు జనవరి 8 ఎమ్మిగనూరునియోజకవర్గంలో ప్రధాన కూడలిలో ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు నిరాహార దీక్షలు కొనసాగాయి. ఎమ్మిగనూరు ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మిగనూరు జిల్లా సాధనకు మద్దతు తెలుపుతూ ఉంటే రాజకీయ ప్రజా ప్రతినిధులు మాత్రం స్పందించడం లేదని జేఏసీనాయకులుధ్వజమెత్తారు. ఎమ్మిగనూరు రాజకీయ ప్రజా ప్రతినిధులు తక్షణమే ఎమ్మిగనూరు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు ప్రజలను కేవలం ఓట్లకు సీట్లకు మాత్రమే కావాలనుకుంటే రాబోయే రోజుల్లో రాజకీయ నాయకుల పరిస్థితి వేరే లా ఉంటుందనిజేఏసీనాయకులు హెచ్చరించారు. ముఖ్యంగా వైసిపి పార్టీ నాయకులు ఎమ్మిగనూరు ప్రజల మీద ఉండే నమ్మకాన్ని నిరూపించుకోవాలని ఆదోని జిల్లాకు మద్దతు తెలిపి ఆదోని జిల్లాకు అడ్డుపడింది మీ పార్టీ నే అని విమర్శించారు.గత మీ ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజనలోరాయలసీమ ప్రాంతాన్ని మరిచి ఈ పశ్చిమ ప్రాంతంపై కక్ష కట్టి ఆదోని ని జిల్లా చేయలేదని మరి ఇప్పుడు ప్రస్తుతం రాజకీయ లబ్ధి కోసం ఉనికి కోసం వందల వాహనాలతో వెళ్లి మద్దతు ఇవ్వడం చాలా హాస్యాస్పదమని దుయ్యబట్టారు. ఇప్పుడు ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్ష కోరిక మేరకు ఎమ్మిగనూరు జిల్లాకు మీ సంపూర్ణమైన మద్దతు ఉందా లేదా అనేది ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చార్లెస్ రాజోలప్ప రాము పరమేష్ ఓబులేషు పేటయ్య గోవిందమ్మ రఘు తదితరులు పాల్గొన్నారు









# ముగిసిన ధనుర్మాస జయంతి ఉత్సవాలు.

రేపల్లె మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయి.. శ్రీదత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస జయంతి ఉత్సవాలు 81 వ వార్షికోత్సవం ఆరవ రోజుకు చేరి ముగిశాయి.ఉదయం స్వామివారికి సుప్రభాతం, కాగడా హారతి నిర్వహించారు. సాయినాధునకు సుగంధ ద్రవ్యాలతో పంచామృతాలతో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ పూజలో ఆత్మూరి వాళేశ్వరరావు..భవాని,తూనుగుంట్ల గంగాధరరావు..శ్రీవాణి దంపతులు పాల్గొని పూజలను నిర్వహించారు.అనంతరం స్వామివారికి మధ్యాహ్న హారతిని సమర్పించారు. సాధనమండలి బ్రహ్మ విద్యాసం ఆధ్వర్యంలో నారాయణ ఉపనిషత్తు,అమృత బింధో పనిషత్తు,గీతా పారాయణ తత్వము సారాంశము నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో నారాయణ సేవ(అన్న ప్రసాద వితరణ) వెయ్యి మందికి నిర్వహించారు.ఈ కార్యక్రమాలను దేవాలయ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, మెంటా సాంబశివరావు, కూరాళ్ళ రవికుమార్,బూర్లే కిరణ్ కుమార్,బట్టు రమేష్ బాబు తదితరులు పర్యవేక్షించారు.

# దైవభక్తితో పాటు దేశభక్తి కలిగి ఉండాలి:

### - పొన్నపల్లి సత్యనారాయణ



రేపల్లె , 8 1 26..:సమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండల సమావేశం శ్రీ వేణు గోపాలస్వామి దేవస్థానం ఆవరణంలో జరిగింది.ఈ సందర్భంగా జిల్లా దేవాలయ ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధనుర్మాసం జనవరి 14వ తేదీ వరకు ఉదయాన్నే తెల్లవారుజామున మేలుకొలుపు నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నగర సంకీర్తన మేలుకొలుపు ముగింపు కార్యక్రమాలు నిర్వహించుకోవాలి. 12వ తేదీ వివేకానంద జయంతి నిర్వహిస్తామన్నారు.12వ తేదీ నుండి 26వ తేదీ వరకు భారత మాత పూజలు జరుపుకుంటూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు.10వ తేదీ రెండవ శనివారం సత్సంగం నిర్వహించుకోవాలన్నారు.15,29 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.ప్రతి గ్రామంలో భారతమాత ధార్మిక సమితి ఆధారంగా నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ వేల్పురి శ్రీనివాసరావు, వామనపల్లి కోటేశ్వరరావు,మాచర్ల రంగారావు,కొసనం భాస్కర వెంకటరమణ, మురుగుడు శ్రీనివాసరావు, చందులూరి నరసింహారావు, రామిశెట్టి సత్యమోహనరావు మాచర్ల తులసి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కలియుగంలో హరినామ సంకీర్తన ద్వారా ముక్తి:

### -ఇస్కాన్ ప్రభూజి కీర్తి రాజ్ దాస్

రేపల్లె 8 1 26ఐలవరం ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా జరుగుతున్న నగర సంకీర్తనలలో ఇస్కాన్ ప్రభూజి కీర్తి రాజ్ దాస్ తెల్లవారుజామునే పాల్గొని గ్రామ పురవీధులలో నగర సంకీర్తనలు చేశారు ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వారిని దర్శించుకుని ఆశీర్వచనం పొందారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగంలో హరినామ సంకీర్తన చేయడం ద్వారా భగవంతుని చేరుకోవచ్చని ముక్తిని పొందవచ్చు అని నగర సంకీర్తన ద్వారా గ్రామం మొత్తానికి శుభాలు కలుగుతాయని అన్నారు గోదాదేవి హరినే భక్తగా తలుచుకుంటూ పాసురాలతో హరిని కీర్తిస్తూ స్వామివారిలో ఐక్యమై ముక్తిని పొందిందని అలా వేణుగోపాల స్వామి దేవస్థానంలో గోదా రంగనాయక స్వామి పూజలు నిర్వహించటం అందరికీ శుభదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నపల్లి సత్యనారాయణ దీవి రఘునాథ చక్రవర్తి కొసనం భాస్కర వెంకటరమణ వామనపల్లి కోటేశ్వరరావు పణితపు నాగేశ్వరరావు మాచర్ల రంగారావు జొన్నాదుల సాంబశివరావు జంజనం హేమశంకరరావు కొసనం వాణి, సూర్యావతి తదితరులు పాల్గొన్నారు





# చాట్రగడ్డ...కామరాజు గడ్డ గ్రామాల్లో.. పోలం పిలుస్తుంది కార్యక్రమం...

. రేపల్లె

.రేపల్లె మండలం చాట్ర గడ్డ కామరాజుగడ్డ రైతుసేవ కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు మాట్లాడుతూ అపరాలు.. మొక్కజొన్న పంటలు 20 నుంచి 30 రోజుల దశలో ఉన్నాయని ఎక్కడైతే రసం పీల్చుపురుగులు ఉధృతే ఎక్కువగా ఉన్నచోట ఎకరాకు ఒక లీటర్ నీటికి ఎస్టిమాఫ్రైడ్ మందును 250 గ్రాములు ఎకరాకు లేదా ఇమిడా క్లోప్రిడ్ మందును 250 ఎం ఎల్.ఎకరానికి వాడుకోవాలని మొక్కజొన్న లో పురుగు కొరకు ఇమామెక్టిన్ బెంజోయిట్ 250 గ్రాములు ఎకరాకు అని తెలిపారు ఈ కార్యక్రమంలో విఏఎ లు బిందు, భువనేశ్వరి వీఆర్వో లు పంచాయతీ కార్యదర్శి గ్రామ రైతులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

రేపల్లె నిజాంపట్నం ప్రకృతి వ్యవసాయాన్ని అన్ని గ్రామాల్లో మండలాల్లో విస్తరింప చేయడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి విజయరాజు తెలిపారు దీనిలో భాగంగా కొన్ని గ్రామాల్లో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి కలిగిన వారికి అవగాహన కల్పించడానికి ఈ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా కల్లిఫలం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై దిగుబడులు సాధించిన రైతును సత్కరించారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రబీ పంటలో అంతర పంటలు వేయడం . దానికి సంబంధించిన బయో ఇన్పుట్స్ తయారీ మీద రైతులకు అవగాహన కల్పించారు మండల కోఆర్డినేటర్ ఏమినేని శివకుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని జీవన ఎరువుల ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చుకోవచ్చునని సూచించారు పంచాయతీ కార్యదర్శి సౌందర్య ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు..



# కోడి పందేలు ,పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం చట్టరీత్య నేరం

### -: లిజిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు మరియు పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం చట్టరీత్య నేరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, తెలిపారు.

స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కోడి పందాలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్య నేరమని తెలిపారు. కోళ్లకు కాలికి కత్తులు కట్టడం గాయాలు చేయడం మూగ జీవులకు హాని కలిగించి ఆనందించడం మూగజీవాలపై పందేలు కాయడం నేరం అవుతుందన్నారు. కోడి పందేలు నిర్వహించిన, ప్రోత్సహించిన, పాల్గొనిన వారిపై చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొనబడును. ఈ ఉత్తర్వులు ఉల్లంఘించిన వారి పై సెక్షన్ 10 - ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ ఆక్ట్ 1974 మరియు సెక్షన్ 34- జంతుహింస నివారణ చట్టం 1960 ల ప్రకారం చట్ట రీత్యా క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు.కోడి పందాలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను జిల్లా కలెక్టర్ తో పాటుగా పశుసంమిధక శాఖ జెడి డాక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పి.గ్లోరియా, డి యం ఉ హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, సివిల్ సప్లైస్ డి యం.శ్రీలక్ష్మ,కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున్ రావ్,డి ఎస్ పి. ఆవిష్కరించారు



# ఈ పంట నమోదును పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి విజయబాబు.

రేపల్లె నిజాంపట్నం

మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట యాప్ నందు తమ పంట వివరాలను నమోదు చేసుకోవాలని నిజాంపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి రైతులకు సూచించారు మండలంలోని కూచినపూడి రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి గ్రామంలో వేసిన మినుము పెసర పంటలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకోవడం వలన ప్రభుత్వం నుండి వచ్చి వివిధ రకాల పథకాలను పొందవచ్చును అన్నారు అందువలన రైతు సోదరులందరూ తప్పనిసరిగా పంట వివరాలను కంపర్దిలో గల రైతు సేవా కేంద్రాలు సిబ్బంది ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు..

